# అబ్యుడు

**- సింహాప్రసాద్**




శనివారం సాయంత్రం.

అంటే అండాళ్ళమ్మగారింటికి బోజనాని కెళ్లా లన్నమాట

అద్దంలోకి చూస్తూ తల దువ్వుకుంటూ అనుకున్నాడు మూర్తి. శరీరమంతా నిస్తేజం వ్యాపించింది

లావుగా ఎత్తుగా భారీగా వుండి నుదుట రూపాయి బిళ్ళంత బొట్టు పెట్టుకుని మెడనిండా ఆబరణాలు దిగేసుకుని ఎప్పుడూ రేడియోలా ఖంగున మ్రోగుతూ అమ్మోర్లా అన్పించే అండాళ్ళమ్మగారి రూపం అద్దంలో కన్పించిందతనికి

పోనీ మానేస్తే?

అంతక్రితం వారం ఆవిడన్న మాటలు గుర్తొచ్చాయి వచ్చేవారం తప్పకుండా రా మూర్తీ కాస్త పెందరాళే రా సుమా కొంచెం ముఖ్యమైన పనుంది మర్చిపోయేవు సుమా

ఆవిడ చెప్పే పన్లేమిటో తెలుసు తనకి బజారు కెళ్లి సరుకులు తేవడం, పిండి కారం లాంటివి మిల్లుకి తీసుకెళ్లి ఆడించడం, వూళ్లోనే వున్న బందువులకి ఏమైనా తినుబండారాలో పచ్చళ్లో అందించడం పూజలూ వ్రతాలూ చేస్తుంటే వ్రత కథలు చదవటం వగైరాలు

ఆవిడేకాదు తను వారాలు తింటున్న అందరూ ఏవో పనులు చెబుతూనే వుంటారు కానీ అంతా అర్థించడమో నొచ్చుకుంటూ అడగటమో చేస్తారు అంచేత తనేమీ ఫీలవకుండా ఆయా పనులు చేసి పెడుతూంటాడు కాని అండాళ్ళమ్మగారు ఏపని వాడికో చెప్పినట్టు ఆజ్ఞాపిస్తూంటుంది తనెంత వారాలబ్బాయి అయినా డిగ్రీ చదువుతున్నవాడూ అభిమానవంతుడూ గనుక ఆవిడ మాటలకి బాధ కలుగుతూంటుంది అలా అని ఆ ఇల్లు వదలి ఇంకో ఇల్లు చూసుకుందామంటే అదంత తేలికైన పనికాదే, అదిక ధరల రోజుల్లో

బావుండదన్పించి అయిష్టంగానే బయల్దేరాడు గదికి తాళంవేసి

దారిలో శారదా హాలు దగ్గర క్లాస్‌మేట్ శ్రీదర్ ఎదురయ్యాడు ఏం గురూ – సినిమాకా? అన్నట్టు నువ్వు సినిమాలు చూడవుకదూ బోజనానికా?

తలూపాడు

ఎవరింటికేమిటి?

అండాళ్ళమ్మగారింటికి

ఓహో తాటకి ఇంటికా ఆవిడేం పెడుతుంది పిండాకుడుగాని ఇంకేదైనా ఇల్లు చూసుకోక పోయావా

చూడాలి పైకి అలా అన్నాడన్న మాటేగాని వుదారంగా వారానికి ఒక్క పూటైనా పెట్టేవాళ్ళు చాలా అరుదుగా వుంటారన్న సత్యం అతడికి తెలీంది కాదు

ఆ హిడింబితో పాపం ఆ నరమానవుడెలా వేగుతున్నాడో ఏమోరా నువ్వు మాత్రం జాగ్రత్త సుమా ఎప్పుడో గట్టిగా కోపం వచ్చి ఒక్క టేసిందంటే అప్పుడమైపోతావు అసలే అర్భకుడివి '

నువ్వుతూ ముందుకి నడిచాడు మూర్తి అతడి క్కాస్త సంతోషం కలిగింది కూడానూ

నిజానికి శ్రీదర్ అండాళ్ళమ్మగార్నెప్పుడూ చూళ్లేదు మూర్తే మొదట్లో ఆవిడరూపం గురించీ ఆమె భర్త అవతారం గురించీ చెప్పేడు చిలవలు పలవలుగా స్నేహితులకి దాంతో వాళ్లావిడ్ని గయ్యాళి సూర్యకాంతంగా చిత్రించి జోకు లేస్తూంటారు తనూ ఆ జోకుల్ని ఎంజాయ్ చేస్తుంటాడు తప్ప చాలామంది కన్నా ఆవిడ భోజనం బాగా పెడుతుందన్న సంగతి మాత్రం ఎన్నడూ ఎక్కడా బయటపెట్టలేదు!

ఇంతలో ఎవరో పిలిచినట్టన్పిస్తేనూ తలత్రిప్పి చూశాడు డాబా మెట్లమీద నిలబడి పిలుస్తోంది సరస్వతి

లోపలి కెళ్లేడు

దేవుళ్లా కన్పించావబ్బాయ్ కొంచెం మా బంధువుల్ని బస్సెక్కించొద్దూ అందావిడ

తలూపేడు మూర్తి

ఈ అబ్బాయెవరూ? బంధువులావిడ అడిగింది

వారాలబ్బాయి మనింట్లో తింటూ చదువు కుంటున్నాడు మంచి తెలివైన కుర్రాళ్ళండి తండ్రి ఆయన వారాల పేద బ్రాహ్మడు మీరు రెండు ముద్దలు పెడితే చదువు కొనసాగిస్తాడని వీళ్ళ నాన్న బ్రతిమాలేనూ మీ అబ్బాయిగా రొప్పు కున్నారు

చేసిన పుణ్యం వూరికే పోదులేమ్మా చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత మహదేవ అన్నారు అంటూ లేచి, "అబ్బాయ్ ఈ సంచీలందుకో నాయనా అందావిడ

# అల్లుడు

రెండు సంచుల్నీ అందుకోక తప్పలేదు మూర్తికి అందుకున్నాక తెలిసొచ్చింది వాటి బరువు!

వస్తానమ్మా సరస్వతమ్మా బ్రతికి బాగుంటే మళ్ళీ అంతర్వేది తీర్థానికొస్తాను అంది

మంచిదండి జాగ్రత్తగా వెళ్ళిరండి

జాగ్రత్తలు తీసుకోవడానికి నా దగ్గరే ముందనీ నా బొంద! అన్నట్టు అబ్బాయి నమ్మదగ్గవాడే కదా మెల్లగా అడిగిందావిడ అయినా అవి మూర్తి చెవిలో పడ్డాయి

బంగారం అనుకోండి మీరలాంటివేం పెట్టుకోకండి

అనుకున్నాన్లే – వస్తానమ్మా

దారి పొడవునా ఆవిడ తన సొదా తమ గత కాలపు గొప్పలూ చెబుతూనే వుంది అసహనంగా వింటూ అనుసరించాడు ఓ ప్రక్కన చేతులు లాగేస్తున్నాయి మరో ప్రక్క ఆవిడ సుత్తి కార్యక్రమం కొనసాగిస్తోంది

తమ శాఖ, గోత్రాల వగైరాలు కనుక్కుని ఎగిరి గంతేసిందావిడ మా వాడివేనే అలా చెప్పు పిల్లాడు బావున్నాడూ అనుకుంటున్నాను ఇందాకట్నుంచీనూ మా వాడివి గనుకే అలా అన్పించిందన్నమాట ఒరే మా చెల్లెలి కూతుర్నిప్పిస్తానూ పెళ్ళి చేసుకోరా వాళ్ళూ బ్రతికి చెడ్డవాళ్ళేగాని మరీ మీలాటి వాళ్ళుకాదులే మీ నాన్నతో మాట్లాడి కాళ్ళుముక్కురాయి కళ్ళకద్దుకుని చేసుకోవాల్సిన సంబంధం అని చెప్పు కట్నం ఇవ్వరని ఇదవ్వకు రెండువేల్దాకా ఇప్పిస్తాన్లే ఎంత ఇదైనా మగపిల్లాడివాయె! '

రోషంతో మూర్తి ముక్కుపుటాలదిరాయ్ బలవంతాన నిగ్రహించుకుంటూ చప్పుడు కాకుండా పళ్ళు నూరుకున్నాడు

తను వారాలబ్బాయి అయినంత మాత్రాన తననంత హీనంగా లెక్కగడతారా? తను మగాడు బుద్ధిమంతుడు ఆపైన ఫైనల్ ఇయర్ డిగ్రీ స్టూడెంటు! తను వూ( అంటే పదివేలు కట్నం మిస్తామంటూ జనం క్యూ కట్టరూ?

హు(, అసలీ అవమానాలూ, అవహేళనలూ అన్నీ తండ్రి వల్లే వస్తున్నాయి వాళ్ళింటి దగ్గరా వీళ్ళింటి దగ్గరా అడుక్కుతింటూ చదువుకునే బదులు చదువు మానేసి వుద్యోగ ప్రయత్నాలు చేస్తానంటే వినకుండా డిగ్రీ లేకుంటే రెండు పూటలా అన్నం పెట్టే వుద్యోగం దొరకదంటూ కాలేజీలో చేర్పి వారాలు కుదిర్చాడు!

మాట్లాడవేంరా వారాలు తింటున్నా టిక్కు తగ్గలేదు ఒక విసురు విసిరింది

చేతుల్లోని సంచుల్తో ఆవిడ నెత్తి మీద బాదాలన్పించిందతడికి నువ్వు చేస్తున్న పనేమిటి మహాతల్లీ? తెలిసిన వాళ్ళింట్లోనూ తెలీని వాళ్ళింట్లోనూ పదీ పాతికా భియ్యం అపరాలూ అడుక్కోవడం కాదూ? అని చెప్పాలన్పించింది

ఆవిడ నోట్లో నోరు పెట్టడం ఇష్టంలేక పెద్ద పెద్ద అడుగులెయ్యసాగాడు

'అయ్యో అయ్యో ఆ పరుగేవిటీ ఇప్పుడు నేనేమన్నాననీ, బలేవాడివేనే అందుకే మింగ మెతుకు లేకుండా పోయింది

నలుగురికీ విన్పించేలా గొణుగుతూ అతడా సంచుల్తో ఎక్కడ మాయమవుతాడో నన్న బయంతో గబగబా నడవసాగింది ఆయాస పడ్తూనే

ఆవిడ్ని బస్టాండులో వదిలేసి బస్సెప్పుడొస్తుందో కనుక్కోమని ఆవిడ అంటున్నా విన్పించుకోకుండా వచ్చేశాడు మూర్తి .

మనస్సంతా వికలమయ్యింది అండాళ్ళమ్మ గారింటికి వెళ్ళామా వద్దా అని ఒక్కక్షణం తటపటాయించాడు ఆవిడ తప్పకుండా రమ్మని మరీమరీ చెప్పడం గుర్తొచ్చి అటు అడుగు లేశాడు అయిష్టంగానే

గేటు తీస్తోంటే స్కూటరొచ్చి ఆగింది

ఎక్కడి కెళ్ళిపోయ్ నువ్వు రాలేదని కంగారు పడుతూ తీసుకు రమ్మని పంపితేనూ నీ గది కొచ్చేను తాళం వేసుంది అన్నారు స్కూటర్కి స్టాండు వేస్తూ అండాళ్ళమ్మగారి భర్త కోటేశ్వరావుగారు

ఫ్రండ్స్ రూమ్ కెళ్ళానండి తనని వెదుక్కుంటూ ఆయనొచ్చినందు కాశ్చర్యపోతూ అన్నాడు

ఇంకా అక్కడే నిలబడ్డావేం మూర్తీ రారా ఇవాళ పెందలకాడే రమ్మని చెప్పేనుగా ప్రొద్దుటపూట కూడా భోజనానికి రమ్మంటే కుదరదన్నావాయె సరి సర్లే బాత్రూమ్లో కెళ్ళి స్నానం చేసిరా దడదడమని వాన కురిసినట్టన్నారు అండాళ్ళమ్మగారు

ఇబ్బందిగా చూశాడతడు కానప్పటికే ఆమె లోపలికెళ్ళిపోయింది

ఆ తువ్వాలు తీసుకెళ్ళవోయ్ కోటేశ్వరావుగారన్నారు

మరి చేసేది లేక 'ఎందుకొచ్చాన్రా బాబూ' అని తిట్టుకుంటూ బాత్రూమ్ కెళ్ళాడు మూర్తి

తలారా చెయ్యి మూర్తీ షాంపూ సీసా లోపలే వుంది చూసుకో మళ్ళీ విడిచిన బట్టలు కట్టుకోకుండా తువ్వాలు కట్టుకుర్రా అని కేక పెట్టిందావిడ

కసిదీరా ఆవిడ్నీ ఇలాటి ఇల్లు కుదిర్చిన తండ్రినీ తిడుతూ స్నానం చేసొచ్చాడు

దేవుడి గదిలోకి తీసుకెళ్ళి నుదుట బొట్టు పెట్టిందావిడ కొత్త ఫాంటూ షర్టూ అతడి చేతుల్లో పెట్టింది

అదిరి పడ్డాడతడు తన కళ్ళని నమ్మలేకుండా వున్నాడు మూర్తి

ఆవిడ కళ్ళల్లో నీళ్ళు!

అతడి గుండెలు కరిగి నీరయ్యాయి

బట్టలు కట్టుకో బాబూ కళ్ళు తుడుచుకుంటూ బయటి కెళ్ళిపోయిందామె

ఇది కలో నిజమో తేల్చుకో లేకుండా వున్నాడు మూర్తి

సరిగ్గా సరిపోయిన రెడీమేడ్ దుస్తుల్ని తొడుక్కుని ఫేన్ దగ్గర తలార బెట్టుకున్నాడు అండాళ్ళమ్మగారిలో వచ్చిన మార్పు గురించే ఆలోచిస్తూ

మూర్తినీ భర్తనీ భోజనానికి పిలిచిందావిడ

పాయసం గారెలు బంగాళాదుంప కుర్మా కొబ్బరి పచ్చడి

అన్నీ తన కిష్టమైనవే ఆనందంతో వుబ్బి తబ్బిబ్బవుతూ అండాళ్ళమ్మ గారి వంక చూశాడు

వెన్నెల చూపుల్తో కన్నతల్లిలా కన్పించింది

తన గుండెల్నెవరో వుక్కు హస్తాలతో పిండినట్టు బాధపడ్డాడు మూర్తి ఇలాటి అమృతవల్లి గురించా తనేదేదో అనుకుంటూ విషప్రచారం చేస్తున్నాడు?

పాల మారింది

ఆవిడ గబుక్కునొచ్చి తల మీద తట్టింది ఆప్యాయంగా

ఆమె మొఖంలోకి చూడలేక తలొంచుకుని భోంచేశాడు తృప్తిగా

వక్కపొడి ఇచ్చింది

కోటేశ్వరావుగారితో కబుర్లు చెబుతూ కూర్చున్నాడు కాస్సేపు

అండాళ్ళమ్మగారు పది నోటు తెచ్చిస్తూ సినిమా కెళ్ళు బాబూ ఇవాళ మా పెద్దాడి పుట్టినరోజు బ్రతికి బట్టకట్టి వుంటే నీ అంతే నీలాగే వుండేవాడు అనేసి గిరుక్కున వెనుదిరిగిందామె కన్నీళ్ళు కనబడకుండా

నిశ్చేష్టుడయ్యాడు మూర్తి

తననామె కొడుకులానే చూస్తూ తనవాడిలానే మాట్లాడుతూ తన వారికి చెప్పినట్టే పనులు చెబుతోంటే తను కృతఘ్నుడై

తిండిబట్టా సంపదా లేనివాళ్ళు హీనులు కాకపోవచ్చు

అనురాగాల్ని అర్థం చేసుకోలేనివాళ్ళు దౌర్భాగ్యులు కాకపోవచ్చు

కాని –

ప్రేమాభిమానాల్ని అపార్థం చేసుకున్న వాళ్ళు మాత్రం నిశ్చయంగా హీనులూ, దౌర్భాగ్యులూ నికృష్టులూనూ!

నీళ్ళు నిండిన కళ్ళతో బాధగా ఆర్తిగా ప్రాధేయ పూర్వకంగా చూశాడు మూర్తి

ఆమె మాతృదేవతలా కన్పిస్తోంటే క్షమించమన్నట్టు చూశాడు మూర్తి

బిడ్డ తప్పుల్నెన్నైనా క్షమించగల మాతృమూర్తిగా ప్రసన్నంగా చూసిందామె □